


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

మంగళవారం 29 ఏప్రిల్ 2025

# విద్యార్థులు ఉత్తమ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి

## – అటవీ ,దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ









మిగతా 5లో

# రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకే భూభారతి చట్టం

- గజ్వేల్ పట్టణంలో భూ భారతి చట్టం గురించి అవగాహన
- గజ్వేల్ పట్టణంలో భూ భారతి చట్టం గురించి అవగాహన
- భూ భారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- పెండింగ్ సాధా బైనామా దరఖాస్తులకు భూ భారతి తో పరిష్కారం
- భూ భారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- పెండింగ్ సాధా బైనామా దరఖాస్తులకు భూ భారతి తో పరిష్కారం

:జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి




మిగతా 4లో

# హైద్లాపూర్ గ్రామంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత





మునిపల్లి మేజర్ న్యూస్ ః మండలంలోని హైద్లాపూర్ గ్రామంలో అక్రమంగా నిర్మించిన నిర్మాణం ,రేకుల షెడ్లను సోమవారం నాడు కలెక్టర్ క్రాంతి వల్లూరి ఆదేశాల మేరకు తహసీల్దార్ గంగా భవాని, ఆర్ఐ సురేష్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ లు కూల్చి వేశారు. ఈ సందర్భంగా గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న పిల్లర్ల స్థాయిలో ఉన్న ఒక ఇల్లు, 3రేకుల షెడ్లను జేసీబీల సహాయంతో నేల మట్టం చేశారు. దీంతో తామునిర్మించుకున్న ఇళ్లను కూల్చి వేయడం ఏమిటని అధికారులను నిలదీసినప్పటికీ గతంలో మీకు పంచాయతీ నుంచి నోటీసులు జారీ చేయడంజరిగిందని చెప్పారు. దీంతో అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చి వేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

# గాయత్రి అమ్మకు అండదండలు ఎవరివి..?

**- సంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఇప్పుడు ఒకే ఒక ప్రశ్న అందరి నోటాడుతోంది**

**- ఇంచార్జి డీఎంహెచ్‌వో గాయత్రిదేవిని కాపాడుతున్నది ఎవరు..?**



సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : నాలుగేళ్లుగా ఇంచార్జి హోదాలో కొనసాగుతున్న గాయత్రిదేవిపై అవినీతి, అక్రమాల ఆరోపణలు వెల్లువెత్తుతున్నా.. ఇప్పటికీ ఎటువంటి చర్యలు కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. జిల్లాలో చిన్న స్థాయి ఉద్యోగి తప్పు చేసినా అధికారుల నుంచి కఠిన చర్యలు ఎదురవుతుంటాయి. కానీ జిల్లా స్థాయిలో ఉన్న అధికారి మీద తీవ్ర ఆరోపణలు వచ్చినా, పై అధికారులు మౌనమే పట్టుకోవడం చర్చనీయాంశమైంది. పలు పత్రికలో వరుసగా వచ్చిన కథనాలు జిల్లాలో సంచలనం సృష్టించాయి. గాయత్రిదేవి వ్యవహార శైలి పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. అయినా జిల్లా కలెక్టర్ నుంచీ, ఆరోగ్య శాఖ మంత్రివర్యుల వరకూ ఎవరూ స్పందించకపోవడం గమనార్హం. అధికార యంత్రాంగం అంతా మౌనవ్రతం తీసుకున్నట్టుగా మారిపోయిందని ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. “ఎవరి మద్దతుతో గాయత్రిదేవి ఇంత ధైర్యంగా కొనసాగుతున్నారు?” అనే చర్చ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో వేడెక్కిపోతోంది. గతంలో ఇక్కడ పనిచేసిన ఓ ఉన్నతాధికారి అండదండలే ఆమెకు ఇప్పుడు రక్షణ కవచంలా మారాయని ఉద్యోగుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇది ఎంతవరకు నిజమో తెలియదు గానీ, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మాత్రం ఆరోపణలకు బలం చేకూర్చుతోంది. బీఆర్ఎస్ హయాంలో బాధ్యతలు చేపట్టిన గాయత్రిదేవి, మూడేళ్లు గడిచినా కూడా, రెగ్యులర్ పోస్టు కాకుండా ఇంచార్జిగా కొనసాగడమే కాదు, ఆరోపణల మధ్యలో కూడా పదవి మరింత బలపడించుకోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రభుత్వం మారినా ౹ అధికారుల తీరులో మార్పు కనిపించలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా గాయత్రిదేవి స్థానం మాత్రం మరిచిపోలేదు. కొత్త అధికార పార్టీలోనూ వత్తాసు సంపాదించుకుంటూ తన పదవిని గట్టిపెట్టుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. జిల్లాలో ఆరోగ్యశాఖ అనైతిక చర్యలకు అడ్డాగా మారిందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. అవినీతి ఆరోపణలపై స్పందించాల్సిన ఉన్నతాధికారులు, మంత్రివర్యులు ఎందుకు మౌనంగా ఉన్నారు? అధికారంలో ఉన్న పార్టీ నేతల ఆశీస్సులతోనే ఈ పదవీ పరిరక్షణ సాగుతోందా? అన్న ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదు.

# సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం





రామయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మున్సిపాలిటీలోని ఎస్సీ కాలనీలో సోమవారం నాడు సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సొసైటీ చైర్మన్ బాదే చంద్రం టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని రైతులు కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాడి వెంకటి పాతూరి సిద్ధ రాములు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేసిన బిఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు

## : నిజాంపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ : వరంగల్ ఎల్కతుర్తిలో జరిగిన రథోత్సవ భారీ బహిరంగసభ బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ కార్యకర్తలను నాయకులను ప్రజలకు మంచి సందేశాన్ని ధైర్యాన్ని కలిపిస్తూ ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ ఉత్సాహంతో నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి రాబోయేకాలంలో మన పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. భారీ బహిరంగ సభ విజయవంతం చేయడంలో భాగ్య స్వాములైన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు నిజాంపేట బిఆర్ఎస్ పార్టీ మం డల అధ్యక్షులు పరిపాటి సుధాకర్ రెడ్డి, ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవా దాలు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీని తెలంగాణకు శ్రీరామరక్ష అన్నారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేసిన టిఆర్ఎస్ శ్రేణులకు ధన్యవాదాలు

**: రామాయంపేట సొసైటీ చైర్మన్ బాదే చంద్రం**



రామాయంపేట మేజర్ న్యూస్ : వరంగల్ ఎల్కతుర్తిలో జరిగిన రథోత్సవ భారీ బహిరంగసభ టిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ సీఎం కేసీఆర్ కార్యకర్తలను నాయకులను ప్రజలకు మంచి సందేశాన్ని ధైర్యాన్ని కలిపిస్తూ ప్రసంగాన్ని కొనసాగించాలని సొసైటీ చైర్మన్ బాధ చంద్రం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేట మండలం పరిధిలో ని టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఈ ఉత్సాహంతో అందరూ కలిసి రాబోయేకాలంలో మన బి ఆర్ ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. భారీ బహిరంగ సభ విజయవంతం చేయడంలో భాగ్య స్వాములైన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు రామాయంపేట సొసైటీ చైర్మన్ బాధ చంద్రం, ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# రైస్ మిల్లులో స్థానికులకే అవకాశం ఇవ్వాలి

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: స్థానికంగా ఉండే హమాలీలకే రైస్ మిల్లులో హమాలీ పని చేసే అవకాశాన్ని కల్పించాలని హమాలి సంఘం అధ్యక్షుడు మాదం మల్లేశం అన్నారు. సోమవారం స్థానికంగా ఉండే హమాలీలను కాదని బీహార్ కు చెందిన వారిని రప్పించుకొని వారితో హమాలీ పని చేయించడాన్ని నిరసిస్తూ పుల్లూరు గ్రామ హమాలీలు రైస్ మిల్ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా ఉండే తమను కాదని ఇతర రాష్ట్రాల నుండి లేబర్ ను తీసుకువచ్చి లేబర్ కోడ్ యాక్ట్ కు వ్యతిరేకంగా తక్కువ డబ్బులను ఇస్తూ వారితో పని చేయించుకుంటున్నారని, న్యాయంగా తమకు పని కల్పించాలని కోరిన యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైస్ మిల్ యాజమాన్యం స్పందించి



తమకు మిల్లులో పని కల్పించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హమాలీ సంఘం ఉపాధ్యక్షులు రాజయ్య, కార్మికులు రాజిరెడ్డి, శంకర్, చంద్రం, ఎల్లం, కనకయ్య, రంగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ కొనుగోలు కేంద్రాల వద్దకు

## నాయబ్ తాసిల్దార్ అమాలి కూలీలకు గ్లూకోజ్ పౌడర్ పంపిణీ

**: డిప్యూటీ.తాసిల్దార్ ప్రభుదాస్**



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప దేవాలయం దగ్గర కొనుగోలు కేంద్రం వద్ద అమాలి కూలీలకు గ్లూకోస్ పౌడర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి ప్రాథమిక వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం వద్ద ఎండ దెబ్బ తగలకుండా అమాలి కూలీలకు తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్ అమాలి కూలీలకు పంపిణీ చేశారు అలాగే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించామని మరియు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఎప్పటికప్పుడు ఇంచార్జ్ వ్యవహరిస్తున్న డిప్యూటీ తాసిల్దార్ రైతులకు కూలీలకు ఎప్పటికప్పుడు వాటర్ గ్లూకోజ్ పౌడర్స్ పంపిణీ చేసి రైతులకు ఇబ్బందులు ఉన్న వెంటనే లారీలు తెప్పించి రైస్ మిల్క్ పంపిస్తామని రైతులు ఆధారపడవద్దని ఆయన పేర్కొన్నారు.

# వైద్య సేవలు అందించేందుకు తాత్కాలికంగా భవనంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

**- సింగీతం గ్రామంలో తాత్కాలిక భవనంలో 2.45 కోట్లతో మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన హెల్త్ అధికారి గాయత్రి దేవి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య**



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని సింగీతం గ్రామంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు మండలంలోని సింగీతం గ్రామంలో సోమవారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తాత్కాలికంగా అద్దె భవనంలో ప్రారంభించిన సంగారెడ్డి జిల్లా మెడికల్ మరియు హెల్త్ అధికారి డి ఎం హెచ్ ఓ గాయత్రీ దేవి మరియు సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ,రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, ప్రారంభించారు




ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం చికిత్స అందించాలని కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు మండలంలోని సింగీతం గ్రామంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి కృషితో 2.45 కోట్లతో మంజూరు అయినా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సోమవారం నాడు తాత్కాలిక భవనంలో ఏర్పాటుచేసిన చేయడం జరిగిందని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో వీరబద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, నల్లంపల్లి పి ఏ సి ఎస్ చైర్మన్ నాగిషెట్టి పటేల్,,సీనియర్ నాయకులు శశికాంత్ పటేల్, డిసిఎంఎస్సి మాజీ చైర్మన్ సిద్దన్న పటేల్,బస్వరాజు పటేల్,కేదార్ నాధ్ పటేల్, రాయికోడ్ మండల తాజా మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్ ,రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విధర్షన్ రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షుడు బాసిత్ పటేల్, సింగీతం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాజిద్ నాయకులు రాజు కురుమ, రఫిక్,సింగీతం మాజీ సర్పంచ్ అంబన్న,బాలయ్య, వీరేశం, వివిధ గ్రామాల పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వంపై నిందలు వేసేందుకే రజతోత్సవ సభ

**-మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేశారు -కెసిఆర్ సొంతూరు లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు -కనీస సౌకర్యాలు లేక చింతమడక, సీతారాంపల్లి, మాచాపూర్ గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు- -పెండింగ్ బిల్లులన్నీ టిఆర్ఎస్ హయాంలోనివే -కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చిరెడ్డి**



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: మాజీ సీఎం కేసీఆర్ రజతోత్సవ సభ పేరుతో ఏర్పాటు చేసిన మీటింగ్ లో ప్రజలకు, ప్రభుత్వానికి ఉపయోగపడే సూచనలు ఏమైనా చేస్తారని అనుకుంటే రేవంత్ ప్రభుత్వం పై నిందలు వేసేందుకే ఆ సభను నిర్వహించడం సిగ్గుచేటని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చిరెడ్డి అన్నారు. సోమవారం సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడు గ్రామంలోగ్రామ శాఖ అధ్యక్షుడు మల్లారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజతోత్సవ సభలో 16 నెలల పసుకూన ప్రభుత్వమైన కాంగ్రెస్ పై మాజీ సీఎం కేసీఆర్ ఆరోపణలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను ఆయన, ఆయన కుటుంబ సభ్యులు దోచుకొని అప్పుల రాష్ట్రంగా మార్చారని, కెసిఆర్ సొంత ఊరు అయిన చింతమడక గ్రామంతో పాటు, మాచాపుర్, సీతారంపల్లి గ్రామాల్లో ఇంటికి 10 లక్షల రూపాయలతో పాటు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని చెప్పి ఉన్న ఇళ్లను కూల్చి సంవత్సరాలు గడిచిన వారికి కట్టివ్వలేదని, ఆ గ్రామాల్లో పలు కాలనీలలో రోడ్లు వేయకపోవడం తో గ్రామ-స్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు అంజిరెడ్డి తో కలిసి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలోనే తమ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, అప్పటినుండి బిల్లులను చెల్లించకుండా ఇబ్బందులు పెట్టిన కేసీఆర్ నేడు తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం పై 20 శాతం కమిషన్ తీసుకొని బిల్లులు చెల్లిస్తుందని అనడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన పనులకు నెల రోజుల్లోనే బిల్లులు వస్తున్నాయని, కేసీఆర్ ఉద్యమంలో తనతో పాటు వెంట ఉన్న ఉద్యమకారుల్ని కాదనుకొని టిఆర్ఎస్ నుండి బీఆర్ఎస్ గా పార్టీని మార్చి ఉద్యమకారులకు ద్రోహం చేశారని అన్నారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్టులన్ని ఆంధ్ర వాళ్లకే కట్టబెట్టారని, తెలంగాణ వారిని పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, అనిల్ రెడ్డి, నాయకులు అంజిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ సభకు పటాన్చెరు నియోజకవర్గం వచ్చిన నాయకులకు అందరికీ ధన్యవాదాలు తెలిపిన ఆదర్శ రెడ్డి



రామచంద్రపురం మేజర్ న్యూస్:చలో వరంగల్ సభ కు పటాన్చెరువు నియోజకవర్గం నుండి రామచంద్రపురం,భారతీనగర్,పటాన్చెరు డివిజన్లు, తెల్లాపూర్, అమీన్పూర్,బొల్లారం మున్సిపాలిటీలు, జిన్నారం,గుమ్మడిదల, పటాన్చెరు మండల బి.ఆర్.ఎస్ నాయకులు,మండల నాయకులు, డివిజన్ నాయకులు,మహిళా నాయకురాలు,కాలనీ అసోసియేషన్ సభ్యులు,కార్యకర్త లు, శ్రేయోభిలాషులు విజయవంతం చేసినందుకు ప్రతి ఒకరికి పేరున పేరున ధన్యవాదాలు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన తుపాన్

**- బైక్ పై వస్తున్న ఇద్దరి మృతి, - బీఆర్ఎస్ వజ్రోత్సవ సభ నుంచి వస్తున్న తుపాన్ - సిద్దిపేటలో పనికి వెళ్లి బైక్ పై వస్తున్న బస్వాపూర్ గ్రామస్తులు**





మేజర్ న్యూస్,నంగునూరు: సిద్దిపేట హనుమకొండ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. నంగునూరు మండలం రాంపూర్ క్రాసింగ్ దాటిన తర్వాత విజయ దుర్గ డాబా ప్రమాదం జరిగింది. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన తాడెం సారయ్య(35), బండోజు గణేశ్(36)అనే ఇద్దరు తాపీ మేస్త్రీలు సిద్దిపేటకు బైక్ పై పనికి వెళ్లి తిరిగి వస్తుండగా రాంపూర్ క్రాసింగ్ వద్ద వరంగల్ లో బీఆర్ఎస్ సభకు వెళ్లి తిరిగి సిద్దిపేట వైపు వస్తున్న తుపాన్ వాహనం ఎదురుగా వచ్చి ఢీకొంది. దీనితో బైక్ పై వస్తున్న తాడెం సారయ్య(35) అక్కడికక్కడే మృతి చెందాడు. బండోజు గణేశ్ తీవ్ర గాయాలతో కొన ఊపిరితో రహదారిపై పడిపోయాడు. విషయం తెలుసుకున్న రూరల్ సీఐ శ్రీను, రాజగోపాలపేట ఎస్ఐ అసిఫ్, పోలీసులు అక్కడికి చేరుకొని తీవ్ర గాయాలై కొన ఊపిరితో ఉన్న గణేశ్ ను పోలీసులు తమ వాహనంలో ఆసుపత్రి తరలించినా ఫలితం లేకుండా పోయింది. ఆసుపత్రికి వెళ్ళే లోపు గణేశ్ మృతి చెందాడు. చనిపోయిన తాడెం సారయ్య, బండోజు గణేశ్ ల మృతదేహాలను సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు,తాడెం సారయ్య భార్య రేణుక పిర్యాదు మేరకు రాజగోపాల్ పేట ఎస్ఐ అసిఫ్ కేసు నమోదు చేయగా సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## ఆకునూరు జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ ఆధ్వర్యంలో బడిబాట




చేర్యాల : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని పాఠశాలల ఉపాధ్యాయులు ఉప్పల ప్రభాకర్, మెడిచేల్మి అయోధ్య తెలిపారు. సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆకునూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో సోమవారం ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో అన్ని వార్డులలో తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల గురించి విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఉన్నత విద్యార్హతలు, అనుభవం కలిగిన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులకు ఉచిత సౌకర్యాలతోపాటు టెక్నాలజీతో బోధన చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు విద్యా సంస్థలకు వెళ్లి తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన డబ్బులను వృథా చేయవద్దన్నారు. విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనాన్ని సర్కారు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగిల్ల శ్యామ్ సుందర్ రెడ్డి, బూరుగు సత్యనారాయణ, రాధబాయ్, కృష్ణమూర్తి, దాసరి సమ్మయ్య, ప్రేమ్ కుమార్, రాజయ్య, నరేష్,సరోజినీదేవి, భవాని, ఏఏపీసీ చైర్మన్ తోళ్ల రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అలసత్వం వద్దు

**: దుబ్బాక పురపాలక కమిషనర్ ఎం శ్రీనివాస్ రెడ్డి**



దుబ్బాక మేజర్ న్యూస్: రైతులు దళారులను ఆశ్రయించకుండా పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు విక్రయించాలని ధాన్యం కొనుగోలు ప్రక్రియను సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని దుబ్బాక పుర కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం దుబ్బాక పురపాలికలోని చెల్లాపూర్ 2, 3 వార్డుల్లో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తేమ తూకం విషయంలో పొరపాట్లకు తావు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. విపరీతమైన ఎండలతోపాటు అకాల వర్షాలు కురుస్తుండడంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మూలకు చేరిన తాలు యంత్రాలను తక్షణమే మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని సిబ్బందిని కోరారు. పురపాలికలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్ను చెల్లించే వారికి అందించే ఐదు శాతం రాయితీతో కూడిన ఎర్లీ బర్డ్ పథకం మరో రెండు రోజుల్లో ముగియనుందని ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.పట్టణంలోని మూడు చోట్ల నిర్మించిన పుర దుకాణాలకు సంబంధించి ఖాళీగా ఉన్న 12 దుకాణాలకు బహిరంగ వేలం వేసే ప్రక్రియ వచ్చేనెల 8వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. బహిరంగ వేలం ప్రక్రియకు సంబంధించి నేటి నుండి మే 7వ తేదీ వరకు ఆసక్తి గలవారు బ్యాంకు డిడితో కూడిన దరఖాస్తులను పురపాలక కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. ఆయన వెంట మెప్మా సీఈవో సరిత ఆర్పీలు రైతులు తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ





రామాయపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన ముచ్చర్ల కల్పన ,కు 54 వేలు,చల్మెడ గ్రామానికి చెందిన కటికే మల్లికార్జున్,కు18వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,కిమెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, బక్కన్న గారి లింగం గౌడ్,శ్రీ తిరుమలయ్య ఆలయ చైర్మన్ రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రమేష్, డైరెక్టర్లు బాజా రమేష్,చాట్లపల్లి ఎల్ల గౌడ్, కాకి రాజయ్య,బాజా నాగరాజు, దేశెట్టి లింగం, మెట్టు వెంకటేష్, జలంధర్,దేశెట్టి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకే భూభారతి చట్టం

◆ గజ్వేల్ పట్టణంలో భూ భారతి చట్టం గురించి అవగాహన ◆ గజ్వేల్ పట్టణంలో భూ భారతి చట్టం గురించి అవగాహన ◆ భూ భారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ◆ పెండింగ్ సాధా బైనామా దరఖాస్తులకు భూ భారతి తో పరిష్కారం ◆ భూ భారతి చట్టం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ◆ పెండింగ్ సాధా బైనామా దరఖాస్తులకు భూ భారతి తో పరిష్కారం : జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి

గజ్వేల్ మేజర్ న్యూస్ : పెండింగ్ సాధా బైనామా దరఖాస్తులకు భూ భారతి తో పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఐఓసి లోని మీటింగ్ హాల్ లో గజ్వేల్ మండల రైతులు, ప్రజాప్రతినిధులతో భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూ సమస్యలు ఎదుర్కున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు,



ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి 14 ఏప్రిల్ 2025 నాడు ఈ భూ భారతి చట్టం అమలులోకి తెచ్చింది. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ





ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, మండల ప్రత్యేక అధికారీ సువర్ణ, తహసిల్దార్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# పరిశ్రమల రసాయన ఘన వ్యర్థలు పారబోత పై కఠిన చర్యలు తీసుకోవాలి

## - ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన స్థానిక ప్రజలు




జిన్నారం మేజర్ న్యూస్:ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడలోని ఆక్రాన్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ యధేచ్ఛగా రసాయన ఘన వ్యర్ధాలు ను బహిరంగ ప్రదేశాల్లోకి పారబోస్తుందని రైతులకు, స్థానిక ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు. బొల్లారం మున్సిపల్ ప్రజలు ఈ విషయంపై రాములు పలుమార్లు పిసిబి అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌ను కలిసి పరిశ్రమపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. “పిసిబి అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో తాత్సారం చూపుతున్నారు. పరిశ్రమ ఘన వ్యర్ధాల వలన భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి అని రాములు కలెక్టర్ కార్యాలయంలో ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమం లో పాండు, రాజ్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# గడ్డపోతారంలో కొవ్వొత్తుల ర్యాలీ



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీలో పెహల్గామ్ దాడిలో అమరులైన వారికి మున్సిపల్ వాసులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ముదిరాజ్ భవనం నుంచి సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తీవ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు నారబోయిన శ్రీనివాస్, బాలయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# చెట్టుకు ఉరి వేసుకుని కార్మికుడు మృతి





వెల్దుర్తి, మేజర్ న్యూస్...చెట్టుకు ఉరి వేసుకుని గ్రామపంచాయతీ కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన వెల్దుర్తిలో చోటుచేసుకుంది.. వెల్దుర్తి ఎస్సై రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..మండల కేంద్రమైన వెల్దుర్తికి చెందిన ముల్క శేకులు(55) వెల్దుర్తి గ్రామపంచాయతీ కార్మికుడిగా పని చేస్తున్నాడు. ఆదివారం రాత్రి మద్యం సేవించి ఇంట్లో తన భార్యతో గొడవపడి ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. సోమవారం ఉదయం వెల్దుర్తి గ్రామపంచాయతీ పాత కార్యాలయంలో ఉన్న చెట్టు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పోస్ట్ మార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఏడుపాయల హుండీ ఆదాయం 46,08,354లక్షలు



పాపన్నపేట మేజర్ న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయ హుండీ ఆదాయం 58 రోజులకు 4608354 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ వెల్లడించారు. సోమవారం నాడు గోకుల్ షెడ్ లో హుండీ లెక్కింపు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సులోచన హాజరయ్యారు. ఉండి లెక్కింపులో కరీంనగర్ సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ సిబ్బంది సూర్య శ్రీనివాస్ తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంక్ సాధించిన గాయత్రికి ఘనంగా సన్మానం

- సన్మానించిన ఎంపి రఘునందన్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి.





సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సదాశివపేట మండలం, బొబ్బిలి గామ గ్రామానికి చెందిన ఏ.గాయత్రి ఇంటర్ మొదటి సంవత్సరంలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించినందున శుభాకాంక్షలు తెలుపుచూ అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సదాశివపేట మండల అధ్యక్షులు కర్ణం ఆదిత్య, సీనియర్ నాయకులు నాగరాజు, ఎల్లన్న, విద్యార్థి తండ్రి సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పైప్లైన్‌ను పరిశీలించిన ఏఈ



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మిషన్ భగీరథ పైప్లైన్ పనుల తీరును ఏఈ శ్రీనివాస్ పరిశీలించారు. బీరప్ప బస్తి, బాలాజీ నగర్, ఐడిఎ కాలనీ లలో పర్యటించి మిషన్ భగీరథ పైప్లైన్ లీకేజీలను తనిఖీ చేశారు. చిన్న చిన్న మరమ్మత్తులను పూర్తిచేసి సక్రమంగా ఇంటింటికి మిషన్ భగీరథ నీటిని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు టి.భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి

## - అటవీ ,దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...విద్యార్థులు సంప్రదాయ మార్గాలను మాత్రమే ఆశ్రయించకుండా, స్వీయ లక్ష్యాలతో ముందుకు సాగాలని అటవీ, దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం హత్నూరు మండల కేంద్రంలో ని అంబేద్కర్ రెసిడెన్షియల్ కళాశాలలో ఒక కోటి రూపాయలతో నిర్మించిన భోజనశాలకు, 60.50 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లకు,ఎంపీ రఘు నందన్ రావు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి లతో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభ లో మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. విద్యార్థులు తమ భవిష్యత్తుకు ఉత్తమ పునాది వేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఇంటర్మీడియట్ పబ్లిక్




పరీక్షలలో రాష్ట్రంలోనే ఉత్తమ ర్యాంకులు సాధించిన 25 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శాలువాతో సత్కరించి మొమెంటులో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... విద్యార్థులు సంప్రదాయ పద్ధతిలో కాకుండా ఉజ్వలమైన భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు.కళాశాల ప్రశాంత వాతావరణంలో ఉండాలన్నారు.నూతన ప్రభుత్వం లో డైట్, కాస్మెటిక్ చార్జీలు పెంచి,నూతన మెనూ ను అమలు చేశామన్నారు .రోజు వారి మెనూ కచ్చితంగా అమలు చేయాలన్నారు.ఎండ వేడి పెరిగి పోయిందని, చెట్లు నరకవద్దన్నారు.డిమాండ్ ఉన్న కోర్సులు ఎంచుకోవాలన్నారు.విద్యార్థులకు హాస్టల్ లో సమస్యలు ఉంటే చెప్పుకోవడానికి కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలన్నారు .ఎంపీ రఘు నందన్ రావు మాట్లాడుతూ...విద్యార్థులు ఆకాశమే హద్దు గా ఉన్నత స్థాయిలో లో స్థిరపడాలన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మించబడుతుందని స్వామి వివేకానంద చెప్పారని గుర్తు చేశారు. విద్యార్థులకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకోవలన్నారు .తల్లితండ్రుల ఇష్ట ఇష్టాలు పిల్లలమీద రుద్దవద్దని సూచించారు. గతంలో చాలా పేదరికం నుంచి మాలవత్ పూర్ణ , లిఖిత్ జరీన్ లను ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ఈ కళాశాలల్లో ఐఐటి, జేఈఈ లకు శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నామని ,విద్యార్థులకు అన్ని విధాలుగా అవకాశాలు కల్పిస్తున్నట్లు








తెలిపారు. విద్యార్థులు ఉత్తమ భవిష్యత్తు నిర్మించుకోవాలన్నారు. అంతకు ముందు హత్నూర మండల కేంద్రంలో ని తహసిల్దార్ కార్యాలయం ప్రాంగణం లో నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ప్రాంగణం లో చేసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మెదక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి,అదనపు కలెక్టర్ మాధురి,ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , తాసిల్దార్ పర్వీన్ షేక్, కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్, కళాశాల అధ్యాపకులు, ప్రజా ప్రతినిధులు,తల్లితండ్రుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షయను అభినందించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

## - కృష్ణవేణి కీ ఇంటర్ లో 969/1000 మార్కులు

కంది సూర్య మేజర్ న్యూస్.....ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి పూర్తిచేసి ఇటీవల విడుదలైన ఫలితాలలో 1000 మార్కులకు గాను 969 మార్కులు సాధించి టాపర్ గా నిలిచిన కృష్ణవేణి కీ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అభినందించారు. సంగారెడ్డిలో నిరుపేద కుటుంబానికి చెందిన తండ్రి కృష్ణ వేణి ఇంటర్ ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కృష్ణవేణి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అభినందించి స్వీట్లు తినిపించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణవేణి కలెక్టర్/ డాక్టర్ కావాలని సూచించారు. ఈ సందర్భంగా అక్షయ మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఫలితాలలో 977 మార్కులు రావడం సంతోషంగా ఉందన్నారు తనకు ఈ మార్కులు రావడానికి లెక్చరర్లు, ప్రిన్సిపల్ కృషి చేసినట్లు తెలిపారు. ఇంటి కి దూరంగా ఉన్న పట్టుదలతో చదువుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో డాక్టర్ కావాలని అనుకుంటున్నాట్లు ఎంబిబిఎస్ చదవడానికి ప్రభుత్వం కూడా సహకరిస్తే తప్పకుండా విజయం సాధిస్తానని తెలిపారు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిన్ రెడ్డి

వెల్దుర్తి, మేజర్ న్యూస్...నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి అన్నారు. సోమవారం వెల్దుర్తి మండలం లోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి తో కలిసి 11మందికి రూ.6,36,000 విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... నిరుపేదలకు వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతుందని, నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు మల్లేశం, నాయకులు నరేందర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# పూర్తి అనుమతులు లేకుండా దాబా నిర్వహణ

## - రెవెన్యూ ఇరిగేషన్ పంచాయతీ అధికారులు

## - క్షేత్రస్థాయిలో విచారించి చర్యలు తీసుకోవాలి




కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని నేషనల్ హైవే పక్కన గల గిర్మాపూర్ రెవెన్యూ శివారు లో 108 సర్వే నంబర్ లో కింగ్స్ శ్రీ ధాబా పూర్తి అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారు. రెవిన్యూ ఇరిగేషన్ పంచాయతీ అధికారులకు తెలిసినా తెలవనట్టు వివరించడం వెనుక అంతర్యమేమిటో వారికే తెలియాలి.. ధాబా ఏర్పాటు 14 గుంటలలో గతంలో షెడ్డు ఏర్పాటు చేశారు. ఆరు నెలల క్రితం మరో షెడ్యూనిర్మానం అదనంగా నిర్మించారు. దీనికి ఎలాంటి అనుమతులు లేవు నా లా కన్వర్షన్ డిటిసిపి అనుమతి. పంచాయతీ అనుమతులు తీసుకోకుండానే ఆరు నెలల నుండి దాబా నిర్వహిస్తున్నారు. నేషనల్ హైవే పక్కన పూర్తి అనుమతులు లేకుండా యదేచ్ఛగా దాబా నిర్వహిస్తుంటే నిత్యం మండలానికి వెళ్లే అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం వెనుక అక్రమ నిర్మాణాలకు అధికారులు సహకరిస్తున్నారని ఆరోపణలు కూడా వస్తున్నాయి. లేకుండా దాబా పక్కనే ఇరిగేషన్ పంట కాలువ పంటపొలాలకు వెళ్లేందుకుంది. కాలువ పక్కనే జనరేటర్. షెడ్డు నిర్మాణం ఏర్పాటు చేశారు. నిబంధనల ప్రకారం రెండు మీటర్ల దూరం వరకు ఎలాంటి నిర్మాణాలు చేయకూడదు . పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా అనుమతులు పాత షెడ్డు వరకే ఉన్నాయని కొత్తగా నిర్మించిన షెడ్డు కు ఎలాంటి అనుమతులు లేవని విచారణ చేసి జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక పంపించామన్నారు. దాబానిర్వాకులకు నోటీసులు కూడా ఇచ్చామన్నారు. సంబంధిత అధికారులు పూర్తి విచారణ చేపట్టి అక్రమ నిర్మాణాలను చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యతోపాటు వివిధ రంగాల్లో ప్రతిభను వెలికితీయాలి

## : ఎంఈఓ బచ్చల సత్తయ్య



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : విద్యార్థుల యొక్క ప్రతిభ వెలికి తీయడానికి కనీసం సామర్థ్యాలు పెంపొందించాలి.ఎంఈఓ బచ్చల సత్తయ్య అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో సమ్మర్ క్యాంపు భాగంగా సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,విద్యార్థులకు విద్యతోపాటు వివిధ రంగాల్లో ప్రతిభ నైపుణ్యం వెలికితీయాలి. అహ్లాదకరమైన,పాటలు చిత్రలేఖనం కరాటే నృత్య పోటీలు గణితం స్పోకెన్ ఇంగ్లీష్ అన్నింటిలో వారికి జ్ఞానాన్ని అందించడానికి సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెల్లి శ్రీనివాస్ రెడ్డి,కే.రామచంద్రం నాగరాణి,స్వరూప,రాణి,శంకర్ పాల్గొన్నారు.

# నిబంధన ప్రకారమే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించలి

## : జిల్లా డివిజన్ అధికారి సామేశ్వరరావు



కొండాపూర్ మేజర్ న్యూస్: ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం కొండాపూర్ మండలం అనంతసాగర్ గ్రామంలో సోమవారం నియోజకవర్గం ఇంచార్జ్ సోమేశ్వర్ రావు ఎంపీడీవో శ్రీనివాస్ తో కలిసి అనంతసాగర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇందిరమైండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

## – గ్రామ సభల ద్వారా అర్హుల జాబితాను సెలెక్ట్ చేయాలి

### : సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో

చేర్యాల : గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను అర్హులైన వారిని గుర్తించి ఇండ్లు మంజూరి చేయాలని ఇందులో అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా జరగాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రోజున ముస్త్యాల గ్రామంలో 30 మంది లబ్ధిదారుల లిస్టును ఇందులోని పేర్లను ఎంక్వయిరీ నిర్వహించుటకు గ్రామ స్పెషల్ ఆఫీసర్ పి ఆర్ ఏ ఈ శివకుమార్ గారు ముస్త్యాల గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శివ కుమార్ గారికి మరియు ఎంపీడీవో గారికి మెమోరండాన్ని అందించడం జరిగింది. ఆనంతరం కొంగరి వెంకట మావో మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని నిజమైన లబ్ధిదారులైన పేదలను విస్మరించి 30 మంది పేర్ల లిస్టును తయారు చేశారని దీన్ని వెరిఫికేషన్ చేసి అర్హత లేని వారిని తొలగిస్తామని తొలగించిన దాంట్లో అర్హత కలిగిన పేర్లను చేర్చే ఆప్షన్ మాకు లేదని అధికారులు అంటున్నారని ఈ విధానం సరి అయినది కాదని గ్రామంలో వాస్తవంగా ఇల్లులేని నిజమైన పేదలను గ్రామసభ ద్వారా గుర్తించి వారికే ఇండ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులు కుమ్మక్కై అవకతవకలకు పాల్పడితే గత 12 సంవత్సరాల నుండి ఇండ్లు లేక కిరాయి ఇండ్లలో నివసిస్తూ పూరి గుడిసెల్లో నివసిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిజమైన లబ్ధిదారుల ను ఏకం చేసి




నిజమైన లబ్ధిదారులకు చెందే విధంగా పోరాడుతామని హెచ్చరించారు. దారిద్ర రేఖకు దిగువ నుండి పేదరికాన్ని అనుభవిస్తూ ఎలాంటి ఆస్తులు లేని పేదలందరూ ఏకం కావాలని మన హక్కుల సాధన కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు పొందే దానికోసం సిపిఎం నిర్వహించే పోరాటాల్లో పార్టీలకతీతంగా పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు రేపాక కుమార్, గ్రామ పార్టీ శాఖ కార్యదర్శి ఎండి ఎజాస్, గుండ్ర రవీందర్, కార్యకర్తలు కొంగరి కృష్ణమూర్తి, చింతకింది డానియల్ ,యాడారం బ్రహ్మయ్య, నీరటి గాంధీ, తరిగొప్పుల సహదేవులు, తరిగొప్పుల మల్లయ్య, గోగురు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గురించి ఎంపీ కి వినతి పత్రం

చేర్యాల మేజర్ న్యూస్ : బోనగిరి పార్లమెంట్ సభ్యులు చమల్ల కిరణ్ కుమార్ రెడ్డి గారిని వారి క్యాంప్ ఆఫీసులో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వాటి అవకతవకలపై వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఇందిరమ్మ ఇల్లు మంజూరైన అర్హులకు రిజిస్ట్రేషన్ పేపర్లు లేనందున సదా బైనమా పేపర్లతోటి ఇల్లు నిర్మించుకోవడానికి మంజూరు ఇవ్వాలని అలాగే పాత ఇల్లు గ్రామపంచాయతీలో గాని చేర్యాల మున్సిపాలిటీలో గాని ఇంటి నెంబర్ ఉంటే ఇళ్ల పక్కన ఉన్న వారి సొంత జాగాలో ఇల్లు నిర్మించుకొనుటకు అనుమతి ఇవ్వడం లేదని వారి హౌస్ నెంబరు ఇంటి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఆ ఇంటి నెంబర్ తోటి ఖాళీ స్థలాన్ని ధ్రువీకరణ చేసుకొని ఇల్లు మంజూరు ఇవ్వాలని చాలామందికి ఇంటి రిజిస్ట్రేషన్ పేపర్లు లేనందున మంజూరైన ఇళ్లను కోల్పోయే ప్రమాదం ఉందని అధికారులు ఇల్లు రిజిస్ట్రేషన్ పేపర్లు లేనందున ఇల్లు క్యాన్సల్ చేస్తామని అంటున్నారని ఇదే విషయమై ఎంపీ చమల్ల కిరణ్ కుమార్ రెడ్డి గారికి తెలుపగా సిద్దిపేట కలెక్టర్ గారికి ఫోన్ ద్వారా లబ్ధిదారులందరికీ డాక్యుమెంటేషన్ లేనివారికి వారి కాలుస్తాలాలలో ఎలా అయితే అర్హులు అవుతారో చూడాలని కలెక్టర్ గారిని కోరడం జరిగినది ఇందిరమ్మ ఇల్లు వచ్చిన ప్రతి వ్యక్తికి న్యాయం చేయాలని కలెక్టర్ గారికి



సూచించడం అయినది ఈ కార్యక్రమంలో చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింగా రావు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం మండల మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి కాజా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెలగల దుర్గయ్య తాటిపాముల పరుశరాములు తుమ్మ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ రక్షణా గా

## నిలుస్తున్న హుస్నాబాద్ షీటీమ్ బృందం

### – సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి – అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దు




చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతారెడ్డిపల్లి గ్రామంలోలి ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు, సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించిన హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళ కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ.

# కళ్యాణ లక్ష్మి షాది ముభారక్

## చెక్కులు పంపిణీ చేసిన నాయకులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లో సోమవారం నాడు కళ్యాణ లక్ష్మి,షాది ముభారాక్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా లబ్ధిదారులకు సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు పంపిణీ చేశారు అందులో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన కళ్యాణ లక్ష్మి 37 . చెక్కులు మరియు షాది ముభారక్ 23 చెక్కులను మంజూరైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముభారక్ వంటి చెక్కులు ప్రభుత్వం ఇవ్వడం వలన పేద ప్రజలకు ఎంతోగానో ఆర్థికంగా ఆదుకుంటుంది అన్నారు.ఆర్హులైన వారందరికీ కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ కాకుండా ఇంకా మరెన్నో సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింహులు, డి సి ఎం ఎస్ సి మాజీ చైర్మన్ సిద్ధన్న పటేల్, వీరభద్రేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏసయ్య, యూత్ అధ్యక్షుడు విదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, డాక్టర్ వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో రైతులకు ఇబ్బందులు

## లేకుండా కొనుగోలు జరగాలి

### : తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో సోమవారం రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని ఆర్డిఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. మరియు రైస్ మిల్లర్ . తాసిల్దారు విజయలక్ష్మి. జ్ఞాన జ్యోతి. సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకం వేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలవకుండా వాహనాలు సమకూర్చి రైస్ మిల్లు పంపించాలని ఆయన ఆదేశించారు.

# అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్

## – తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్






రామచంద్రాపురం: రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రానగర్ గద్దర్ సర్కిల్ వద్ద అమృత సత్తయ్య కొల్లూరి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సోమవారం నిర్వాహకులు, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ తెలిపారు. వాలీబాల్ టోర్నమెంట్ 04.05.2025 నుండి 05.05.2025 రెండు రోజులపాటు పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మొదటి బహుమతి రూ.99,999, రెండవ బహుమతి రూ.55,555 నగదు ఇవ్వటం జరుగుతుందన్నారు. అదేవిధంగా కబడ్డీ టోర్నమెంట్ 06.05.2025 నుండి 08.05.2025 మూడు రోజులపాటు క్రీడ పోటీలు నిర్వహిస్తామని అన్నారు. మొదటి బహుమతి రూ.99,999, రెండవ బహుమతి రూ.55,555, మూడవ బహుమతి రూ.33,333 గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులందరూ ఈ టోర్నమెంట్ లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్లకు సంబంధించిన వాల్ పోస్టర్ ను మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

# ఘనంగా టీసిఇఐ - స్త్రీ శక్తి అవార్డ్స్ 2025 ప్రధానోత్సవం

## శక్తి మనదే...స్ఫూర్తి మనదే : మహిళా శక్తికి తిరుగులేదన్న మంత్రి సీతక్క




హైదరాబాద్, మేజర్‌న్యూస్: మహిళలు తలచుకుంటే అసాధ్యాలు కూడా సులభ సాధ్యాలవుతాయని, అందుకు ఎందరో మహిళల విజయాలు మన కళ్ల ముందే నిదర్శనంగా నిలుస్తున్నాయని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ చాంబర్ ఆఫ్ ఇవెంట్స్ ఇండస్ట్రీ (టీసిఇఐ) ఆధ్వర్యంలో జరిగిన ప్రతిష్టాత్మక 7 ఎడిషన్ స్త్రీ శక్తి అవార్డ్స్ 2025 కార్యక్రమం సోమవారం మాధాపూర్‌లోని హెచ్‌ఐసిసిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీతక్క స్త్రీ శక్తి అవార్డుల ప్రధానోత్సవాన్ని ప్రారంభించారు. స్త్రీశక్తి అవార్డులకు ఎంపికైన వారికి అవార్డులను బహుకరిస్తూ మంత్రి సత్కారం చేశారు. మహిళ సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, ముఖ్యంగా ఇందిరా మహిళ శక్తి పథకం వంటి వాటి గురించి ప్రస్తావించారు. మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అన్ని విధాలుగా తాము ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ప్రత్యేక ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక






సృజనాత్మక పరిశ్రమలు శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ స్త్రీ శక్తి అవార్డ్స్ వంటి కార్యక్రమాలు మహిళలు ఉన్నత స్థానాల్లోకి రావడానికి దోహదపడతాయని చెప్పారు. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ గ్రామీణ మహిళా ఉద్దీపనకర్తల గుర్తింపులో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని అన్నారు. టీసీఇఐతో కలిసి సెర్ప్ ఆధ్వర్యంలో మహిళలకు ఈవెంట్ మేనేజర్లుగా శిక్షణ ఇవ్వడం ప్రారంభించినట్లు చెప్పారు. టీసీఇఐ అధ్యక్షుడు బలరాం బాబు, స్త్రీ శక్తి అవార్డ్స్ కన్వీనర్ మిల్లెట్ బ్యాంక్ వ్యవస్థాపకురాలు విశాలరెడ్డి మాట్లాడుతూ, స్టీ శక్తి వేదిక మరింత విస్తరిస్తోందని, భవిష్యత్‌లో మహిళల పాత్రను మరింత విస్తృత పరిచేలా సృజనాత్మక ఆర్థిక వ్యవస్థపై ప్రత్యేక కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశామని వివరించారు.

ఈకార్యక్రమంలో ప్రత్యేక, గౌరవ అతిథులుగా తెలంగాణ టూరిజంకు చెందిన ప్రకాశ్ రెడ్డి (ఐపీఎస్ ), టూరిజం శాఖ డైరెక్టర్, జడ్. హనుమంత్ కొండిబా (ఐఎస్ ), కింగ్‌డమ్ ఆఫ్ లెసోతో హానరరీ కాన్సుల్, సురత్ సింగ్ మల్హోత్రా, హెచ్‌వైఎస్‌ఇఎ అధ్యక్షుడు ప్రశాంత్ నదేండ్ల, ఫిక్కి చైర్‌పర్సన్, ప్రతిభా కుందా, యునైటెడ్ వే హైదరాబాద్ చైర్‌పర్సన్ బోర్డ్ మెంబర్ డాక్టర్ కిరణ్మయి పెమ్మసాని పెండ్యాల,ఫీనిక్స్ గ్రూప్, ఎవిపి డిజైన్ విభాగంకు చెందిన హర్షిత అట్లూరి, రైనా సోషల్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ డైరెక్టర్ సంగీతా వర్మలు కూడా హాజరయ్యారు.

**4 విభాగాల్లో 50 మంది అవార్డు గ్రహీతలు వీరే..** అసాధారణ మహిళలకు అందించే స్త్రీ శక్తి అవార్డ్స్ 2025 కోసం దేశవ్యాప్తంగా 250 మందికి పైగా మహిళలు దరఖాస్తు చేయగా 4 విభాగాల్లో 50 మంది మహిళలు ఎంపికయ్యారు: అత్యున్నత గౌరవమైన స్త్రీ రత్న, స్త్రీ మూర్తి, స్త్రీ శక్తి, ప్రత్యేక మహిళా విభాగం అవార్డును అందజేశారు. దేశవ్యాప్తంగా 15 ఏళ్లకు పైగా హాస్పిటాలిటీ, సృజనాత్మక కళలు, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళా ప్రముఖులు రాజనీ నాయర్ డెబ్, మాలిని దివాకల, పుష్ప భాస్కర్, వాణి తమ్మయగారి, మాలిని ఎల్. నరసింహన్‌లకు స్త్రీరత్న అవార్డులకు ఎంపికయ్యారు.

**సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో మహిళలకు అవకాశాలపై ఫ్యానల్ చర్చలు..** సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో మహిళలకు అవకాశాలుపై ప్యానెల్ చర్చలు నిర్వహించారు. ఆక్టోపస్ గ్రూప్ సిఇఒ రాహుల్ రెడ్డి మోడరేట్ చేసిన ఈ చర్చలో నిఫ్ట్ డైరెక్టర్ మాలిని దివాకల, కూచిపూడి నర్తకి నటి సంధ్య రాజు, పల్ప్ కాస్మెటిక్స్ వ్యవస్థాపకురాలు దీప్తి అలపాటి,న్యూస్‌మీటర్ ఎడిటర్ కోరినా ఎనెట్ సువార్స్, పింక్ పాగ్డీ వ్యవస్థాపకురాలు ఫర్హా కుదారి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. సృజనాత్మక రంగాల్లో మహిళలు ఎదగడానికి ఉన్న అవకాశాలు, సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ ద్వారా సామాజిక మార్పు సాధించగల సామర్థ్యంపై ప్రధానంగా చర్చలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఫీనిక్స్ ఫౌండేషన్ సహకారంతో మహిళా వ్యాపారులకు చెందిన 20కిపైగా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు.ఎగ్జిక్యూటివ్ కమిటీ, ప్రెసిడెంట్ బలరామ్ బాబు, రవి బూర, జనరల్ సెక్రటరీ, రామ్ ముప్పన, జాయింట్ సెక్రటరీ, తౌఫిక్ మహమ్మద్, ట్రెజరర్, వర్టికల్ అసోసియేషన్ అధ్యక్షులు, స్త్రీ శక్తి కో-కన్వీనర్లు ప్రభా చౌదరి, వందన రాజా, దీప్తి జై సంజూ, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

# తెలంగాణ తల్లి సోనియా గాంధీ

## సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రవిశేఖర్ రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : తెలంగాణ తెచ్చింది... ఇచ్చింది సోనియాగాంధీ అని ఎన్నో సంవత్సరాల నుండి పరిష్కారం కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పరిష్కారం చేసిందని ఇది యావత్ భారతదేశం గుర్తించిందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి రవిశేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం వెంగళరావు నగర్ కాలనీలో సోనియా గాంధీ చిత్రపటానికి డాక్టర్ రవిశేఖర్ రెడ్డి పాలాభిషేకం చేసారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను విలన్‌గా అభివర్ణించడం సరి కాదని సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, సిఎం రేవంత్‌రెడ్డి న్యాయకత్వంలో తెలంగాణ దిశ మారుతుందని, యావత్ ప్రపంచం తెలంగాణ వైపు చూస్తుందని డాక్టర్ రవి శేఖర్ రెడ్డి అన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- అధికారులను ఆదేశించిన అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు
- జిహెచ్‌ఎంసి పరిధిలో ప్రజావాణికి 67 అర్జీలు





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటి కప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జిహెచ్‌ఎంసి అడిషనల్ కమిషనర్ శివ కుమార్ నాయుడు అధికారులకు సూచించారు.సోమవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో. నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నగరంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అడిషనల్ కమిషనర్ శివ కుమార్ నాయుడు వినతులు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఆయా విభాగాలకు పంపి తక్షణ చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదును ఆయా విభాగాల అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సూచించారు.జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 67 వినతులు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 33, ట్యాక్స్ సెక్షన్ 9, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ విభాగాలకు 3 చొప్పున , అడ్మినిస్ట్రేషన్, శానిటేషన్, ఫైనాన్స్ విభాగాలకు రెండు చొప్పున హెల్త్, విజిలెన్స్, ఎలక్షన్స్, యు .బి.డి, లేక్స్, వెటర్నరీ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 7 ఫిర్యాదులు అందాయి.జిహెచ్‌ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 113 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 42, శేరిలింగంపల్లి జోన్ లో 12 , ఎల్బీనగర్ జోన్ లో 11, సికింద్రాబాద్ జోన్ లో 40, చార్మినార్ జోన్ లో 5, ఖైరతాబాద్ జోన్ లో 3 ఆర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు చంద్రకాంత్ రెడ్డి,సరోజ , వేణుగోపాల్ రెడ్డి, యాదగిరి రావు, రఘు ప్రసాద్, గీతా రాధిక, సత్యనారాయణ, అడిషనల్ సి సీ పీ లు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కైదమ్మ కుంట అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరీకరణ లో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు వునర్జీవనం లో భాగంగా సుందరీకరణ, వునరుద్ధరణ పనులను ఇరిగేషన్, జలమండలి అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారుతుందని, వర్షాకాలంలోవు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.కైదమ్మ కుంట చెరువు వునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ వురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుందని, ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను వునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృా ఎద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుందని అన్నారు. కైదమ్మ కుంట చెరువుకు దశ దిశ మారిందని, ఎన్నో ఏండ్ల సమస్య తీరుతుందని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృాఎద్ధి చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు డీఈ నళిని, ఏఈ పావని, జలమండలి అధికారులు మేనేజర్ శ్రీహరి, సిఎస్ఆర్ ఐటీ సంస్థ ప్రతినిధులు చైతన్య ,రాము, నాయకుడు సుదేశ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం
29 ఏప్రిల్ 2025

# నిన్నటి సభలో నీకు దుఃఖం ఎందుకు వస్తుంది కేసీఆర్

గజ్వేల్ , ములుగు , మేజర్ న్యూస్ : భూ భారతి చట్టాన్ని అమలు చేసినందుక, ప్రజలకు సన్న బియ్యాన్ని అందిస్తున్నందుకా, మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యాన్ని కల్పిస్తున్నందుకా కేసీఆర్ అని, సభలో భూ భారతి చట్టాన్ని గూర్చి సభలో చర్చిస్తే నీకు చెప్పుల దండలు తప్పేవి కావు అంటూ రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రి ఘాటు వ్యాఖ్యలు చేశారు.



సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం శాకారంలో భూ భారతి (ROR ACT 2025) అవగాహన సదస్సులో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ధరణినీ బంగాళా ఖాతంలో కలుపుతామనీ చెప్పాం, భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చాం అని చెప్పారు. అదేవిధంగా ధరణి ముసుగులో బిఆరెస్ నాయకులు సొంతం చేసుకున్నారన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ధరణి మహా




ప్రసాదం అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. నిన్నటి సభలో భూ భారతి గూర్చి చర్చిస్తే చెప్పుల దండలు తప్పేవి కావని ఎద్దేవా చేశారు. ప్రజల అవసరాల కోసమే భూ భారతి చట్టాన్ని మేధావులు,అణువజ్ఞులైన రైతులతో చర్చించి భూ భారతి చట్టాన్ని తెచ్చామన్నారు. ఈ చట్టాన్ని తెచ్చాం కానీ అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రెవెన్యూ అధికారులు తప్పు చేస్తే ఆర్డీవోకు, ఆర్డీఓ తప్పు చేస్తే కలెక్టరు కు, కలెక్టర్ తప్పు చేస్తే సీసీఎల్ఏ కు పిర్యాదు చేయవ చ్చుననీ ప్రజలకు సూచించారు. గత ప్రభుత్వంలో బిఆరెస్ నాయకులు వారి అవసరాలు తీర్చలేదని వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారని, త్వరలో వీఆర్వో వ్యవస్థను ఉనరుద్దరిస్తామని మంత్రి చెప్పారు. అదేవిధంగా అధికారులు రైతు లు కార్యాలయాల చుట్టు తిప్పకుండా వారి సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. రెండు మూడు రోజుల్లోగా ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని పొంగులేటి తెలిపారు.

# అర్హులైన నిరుపేదలకు ఇండ్లు కేటాయించాలి

**◆ అర్హులైన లబ్ధిదారులకు ఇండ్ల ఎంపికలో దక్కని చోటు ◆ అవకతవకలకు పాల్పడుతున్న అధికారులు**

**: సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి**

మద్దూర్/మేజర్ న్యూస్ : అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అధికారులు అవకతవకలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పినప్పటికీ మద్దూర్ మండలంలో సంబంధిత అధికారులు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేయాలని అధికారుల ఆదేశాలు ఉన్నాయని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలను తుంగలో తొక్కుతూ ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా పూర్తిగా కొంతమంది అధికార పార్టీ నాయకుల చేతిలో కీలుబొమ్మలాగా వ్యవహరిస్తూ లబ్ధిదారుల ఎంపికలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని వారు లేనియెడలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున




ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ఎండి షఫీ, నాయకులు నారదాసు కనకయ్య, గూడ నరసింహులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టి చేతులు... పెద్ద హృదయం



సంగారెడ్డి మేజర్ న్యూస్....సంగారెడ్డి నియోజకవర్గంలో నిజాంపూర్ అనే చిన్న గ్రామంలో, పాఠశాల ముట్టడి మధ్య చిన్న చిన్న చేతులు ఓ గొప్ప సంకల్పాన్ని రూపుదిద్దుకున్నాయి. నిజాంపూర్ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులు, దేశాన్ని కాపాడే సైనికుల కోసం ఏదో చేయాలనే తపనతో ముందుకు వచ్చారు. వారికి దినచర్యలో ఆటలు, పాఠాలు, హాస్యం అన్నీ మామూలే. కానీ, మధు–రమైన ఆ చిన్న మనసుల్లో ఒక గొప్ప ఆలోచన ముడిపడింది ం "మన సైనికులకు మనం ఏదైనా సహాయం చేయాలి!" అని. ఆ ఆలోచన మాటలకే పరిమితం కాకుండా, చేతల్లోకి మారింది. తాము వయసులో చిన్నవాళ్లైనా, మనసులో మాత్రం పెద్దల దారిలో నడిచారు. వారందరూ కలసి తామేదరికున్న చిన్న పొదుపు డబ్బులు, చిన్నచిన్న సహాయాలు కలిసి మొత్తంగా రూ. 3333 సేకరించారు. ఈ సేకరించిన విరాళాలను వారు గర్వంగా, నవ్వుతున్న మొగములతో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లుకు అందజేశారు. విద్యార్థుల ఈ చిన్న ప్రయత్నాన్ని చూసి విద్యాధికారి ఆకర్షితులయ్యారు. చిన్న వయస్సులోనే ఇలాంటి సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం గొప్ప విషయమని, వారు భవిష్యత్తులో సమాజానికి మంచి మార్గదర్శకులవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పాఠశాల హెడ్‌మాస్టర్ రామకృష్ణ , ఎంఈవో శంకర్ మరియు ఉపాధ్యాయ వృందం గర్వంగా తిలకించారు. ఆ చిన్నారుల చిరునవ్వులు, వారి సంతోషభరిత కళ్లలో పరిపూర్ణత తేజంగా మెరిసాయి. చిన్న చేతులు చేసే పెద్ద పనులు ఇలా దేశాన్ని ముందుకు నడిపించనున్నాయి.

# మాజీ సర్పంచ్ కు మాతృవియోగం

మద్దూర్/మేజర్ న్యూస్: మండలంలోని బైరాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ వర్మ రాజమల్లయ్య తల్లి కొమరమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. సోమవారం రాజమల్లయ్యను పలువురు నాయకులు పరామర్శించారు. అనంతరం కొమరమ్మ అంత్యక్రియలను గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, బిఆర్ఎస్ మద్దూర్ దూల్మిట్ట మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, మాజీ ఎంపీటీసీలు నందన బోయిన నరసింహులు, గుళ్ళ సత్య కళ ఆనందం, బి ఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షులు ఇమ్మడి సంజీవరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు దేవనూరి దేవదాస్, మేక మల్లేశం, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి పురుషోత్తం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల రసాయన వ్యర్థ జలాల విడుదలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి**





సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లాలోని ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడలోని గ్లోక్యం, శ్రీకృష్ణ ప్రైవేట్ లిమిటెడ్, హైగ్రో తదితర పరిశ్రమలు యథేచ్ఛగా రసాయన వ్యర్థ జలాలను బహిరంగ ప్రదేశాల్లోకి విడుదల చేస్తూ రైతులకు, స్థానిక ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు పటాన్ చెరు వ్యవసాయ సాంకేతిక ఆత్మ కమిటీ డైరెక్టర్ మరియు జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి. ఈ విషయంపై పి.లక్ష్మారెడ్డి పలుమార్లు పిసిబి అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌ను కలిసి పరిశ్రమలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. "పిసిబి అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలో తాత్సారం చూపుతున్నారు. పరిశ్రమల రసాయన వ్యర్థాల వలన భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి," అని పి.లక్ష్మారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ఆవేదన వ్యక్తం చేశారు. గ్లోక్యం పరిశ్రమ ప్రతి రోజు రాత్రి మోటారు సహాయంతో వ్యర్థాలను ప్రధాన కాలువలోకి వదులుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం లోస్థానిక నాయకులు వెంకటయ్య, పాండు, రాములు రాజ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# వెల్దుర్తికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



వెల్దుర్తి, మేజర్ న్యూస్...వెల్దుర్తికి బస్సు సౌకర్యం కల్పించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండలరావు లు సోమవారం మేడ్చల్ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. వెల్దుర్తి నుండి మెదక్, నర్సాపూర్, తూప్రాన్ కు వెళ్లే ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బస్సు సౌకర్యం కల్పించాలని మేనేజర్ ను కోరారు. స్పందించిన మేనేజర్ రెండు మూడు రోజుల్లోగా వెల్దుర్తి బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.